భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

6, డిసెంబర్ 2025, శనివారం | భారత్ సమాచార్

# మల్రెడ్రిగూడెం సర్పంచ్ అభ్యర్థి కోసం సీపీఐ ప్రచారం



**భారత్ సమాచార్, యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదగిరిగుట్ట మండలం మల్రెడ్రిగూడెం గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థి స్వప్న జగన్‌కు మద్దతుగా జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా స్వప్న జగన్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన అభ్యర్థి స్వప్న జగన్, గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం, గ్రామ అభివృద్ధి కోసం ఏకైక లక్ష్యంగా కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, హరిచంద్ర, యాదగిరిగుట్ట మున్సిపల్ సెక్రటరీ బబ్బూరి శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar